అనుదినం జనస్వరం
నవతెలంగాణ
www.navatelangana.com
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 14 జనవరి 2023

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్

అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మార్చి 1, 2, 3 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయమై ఆదిలాబాద్ ఐసీడీఎస్ అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. టీచర్లతో సమానంగా అంగన్వాడి ఉద్యోగులకు వేతనం, పెన్షన్ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదిత సౌకర్యాలు కల్పించాలని అన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే సునిత డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటమ్మ, రత్నమాల, సుభద్ర, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆశన్న, కిరణ్ ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ- కెరమెరి

క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం మండలంలోని నీమ్‌గూడ గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో టోర్నమెంట్‌లు భవిష్యత్తు ఆటగాళ్లకు వేదికగా నిలవాలన్నారు.మారుముల గ్రామాల్లో క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. యువత చదువుల్లోనే కాకుండా క్రీడల్లో సైతం రాణించాలని సూచించారు. క్రీడాపోటీల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సెడ్మకి ద్రుపతాబాయి, ఎంపీపీ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, సర్పంచులు కుంరం నాణేశ్వర్, గెడం మధుకర్,నాయకులు బాలాజీ, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ- నస్పూర్

సీసీసీ సింగరేణి ఉన్నత పాఠశాలలో ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఇంధన పొదుపు అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని మారుమూల కొలాం గిరిజన గ్రామం ముత్యంపేటలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి చేతుల మీదుగా గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజ శ్రేయస్సే పరమావధిగా పేదల కోసం నిరంతర సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ రమకాంత్,డైరెక్టర్ అన్వర్ అజాని,జిల్లా అధ్యక్షుడు విశ్వాస్,సభ్యులు ప్రకాష్, కరీం అలీ,శ్రీధర్,మధుసూదన్‌రావ్,దేవన్న, ఉప సర్పంచ్ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ నగేష్

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రానికి చెందిన పసి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గొడం నగేష్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ పెంటన్న, లతీఫ్, ఎగ్గిడి మల్లారెడ్డి, గోర్బాండ్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ గాలి మధు అధ్యక్షతన సాధారణ పంచాయతీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు అభివద్ధి అంశాలపై చర్చించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుష్పిరెడ్డి రాంరెడ్డి, ఏట మధుకర్, కొప్పుల మధునయ్య, గజ్జి సురేష్, పుప్పాల వాణి, ఈర్ల అరుణ, కోటారీ మహేందర్,కో ఆప్షన్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పనుల పరిశీలన

నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని బుయ్యారం గ్రామ పంచాయతీని ఎంపీఓ శ్రీపతి బాపురావు మొబైల్ ఆప్ ద్వారా తనిఖీ నిర్వహించారు.అనంతరం తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించారు.ప్రతి రోజు ఉదయం 7 గంటలకు విధులకు హాజరై శానిటేషన్ పనులను విస్తృతంగా చేపట్టి, డైలీ శానిటేషన్ రిపోర్ట్‌ను మొబైల్ ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజు ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి చెత్తను వేరు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, హరితహారం మొక్కలు 100శాతం బతికేలా చర్యలు చేపట్టాలని, వాటర్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేసి రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగర్ల శ్రీనివాస్,కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీ

నవతెలంగాణ-తాండూర్

తాండూర్ మండల కేంద్రంలో వాసవిక్లబ్, అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ శ్యామలదేవి ముఖ్య అతిథిగా హాజరై ముగ్గులను తిలకించారు. మహిళలు ముగ్గులతో పాటు కుట్లు అల్లికలు, పెయింటింగ్ తదితర వాటిని నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తహసీల్దార్ కవిత, వాసవిక్లబ్ జిల్లా వైస్ గవర్నర్ వేణుగోపాల్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు అభినవ సంతోష్ కుమార్, పుల్లూరి వెంకటేష్, జిల్లా ఇన్చార్జి మాచుకరి సంతోష్, తాండూర్ క్లబ్ అధ్యక్షులు నరేష్, కార్యదర్శి సాయి, కోశాధికారి మనికృష్ణ, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి శ్రీదేవి, వైశ్య సంఘం తాండూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటలతో రైతులకు మేలు



నవతెలంగాణ-జన్నారం

ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని జన్నారం మండల ఎంపీపీ మాదాడి సరోజన, పోన్కల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. పోన్కల్ గ్రామంలో ఔత్సాహిక రైతు మల్లయ్య పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ లాభాన్ని ఇచ్చే పంటలలో ఆయిల్ ఫామ్ తోటలు ముందుంటాయన్నారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుకు రైతులు ముందుకు రావాలని వారు సూచించారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జన్నారం

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జన్నారం మండల ప్రత్యేక అధికారి రమేష్ సూచించారు. శుక్రవారం జన్నారం గ్రామపంచాయతీలో ప్రజా ప్రతినిధులు, సిబ్బందితో కంటి వెలుగుపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్నదని తెలిపారు. అనంతరం మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామ పంచాయతీలను పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూషణ వేణి గంగాధర్‌గౌడ్, ఎంపీటీసీ రియాజుద్దీన్, పోన్ కల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఇంధనపల్లి సర్పంచ్ సునీత, వైద్యురాలు గంగాదేవి, ఎంపీఓ రమేష్, వార్డు సభ్యులు అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు.శుక్రవారం మందమర్రి లోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ ఈనెల 10, 11న హైదరాబాద్ సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యాలయం మగ్దూం భవన్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయడానికి ఈనెల 22వ తేదీన జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో పార్టీ ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని గ్రామ గ్రామాన పార్టీ విస్తరణ జరగాలని, సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అందే అంతవరకు సీపీఐ ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.విద్యా, వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని పరిశ్రమలు, భూగర్భ గనులు స్థాపించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ఓటు హక్కును నికార్సుగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఓటుకు నోటు అనే నినాదంతో వచ్చే నాయకులను తరిమికొట్టాలని మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి పోడు భూముల, ఓపెన్ కాస్ట్ వలన ఆ ప్రాంతంలో నష్ట పోయినటువంటి భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నేషనల్ హైవే 363 రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే మందమర్రి కేకే ఓసి వద్ద ఏర్పాటుచేసిన టోల్ ప్లాజా వద్ద వసూలు నిలిపివేయాలని, సింగరేణి కార్మికుల సమస్యలను, సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు, స్థానిక ఎన్నికలలో సీపీఐ పార్టీని ఆదరించాలని కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్,నియోజకవర్గ కార్యదర్శిమిట్టపల్లి పౌల్,జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, ఆథోనీ దినేష్, ఎగుడ మొండి, మోతే రాజలింగు, మారపల్లి రవి, తాళ్లపెళ్లి వీరన్న, గడ్డం సంతోష్, బొడ్డు పెళ్లి కుమార్, కొప్పుల సంజీవ్ పాల్గొన్నారు.

వేజ్‌బోర్డు విషయంలో జాతీయ సంఘాలు విఫలం



నవతెలంగాణ-నస్పూర్

వేజ్‌బోర్డు తీసుకురావడంలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయని టీబీజీకేఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఫిట్ కార్యదర్శి మెండే వెంకటి అధ్యక్షతన ఆర్కే7 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.జాతీయ సంఘాలు వేతన ఒప్పందంలో కార్మికులను మోసం చేశారని, టీబీజీకేఎస్ నాయకులను విమర్శించడం తప్ప వారు చేసిందేమీ లేదని అన్నారు. కొన్ని జాతీయ సంఘాలు పనిగట్టుకొని కావాలని కార్మికులకు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, టీబీజీకేఎస్ యూనియన్‌ను కావాలని విమర్శిస్తున్నారని ముఖ్యంగా ఏఐటీయూసీ యూనియన్ నాయకులు అనవసరమైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలను ఏఐటీయూసీ నాయకులు పోగొట్టారని, తిరిగి కేసీఆర్ ఆధ్వర్యంలో మెడికల్ ఇన్వాల్యుడేషన్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు, వికలాంగులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. కోల్ ఇండియాలో లేని హక్కులను సాధించి పెట్టామని, గని ప్రమాదంలో చనిపోతే కార్మికునికి రూ. 20 లక్షలు, సహజ మరణానికి రూ.15 లక్షలు మ్యాచింగ్ గ్రాండ్ రూపంలో ఇప్పిస్తున్నామని అన్నారు. అలాగే అంబేద్కర్ జయంతిని ఫ్లేడే హాలిడేగా, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కు ఆప్షనల్ హాలిడేలుగా ఇచ్చే విధంగా కృషి చేశామని పేర్కొన్నారు. సకలజనుల సమ్మె కాలానికి వేతనం ఇప్పించిన ఘనత టీబీజీకేఎస్‌కు దక్కుతుందని అన్నారు. కార్మికుల క్వార్టర్లలో ఏసీ సౌకర్యం కల్పించామని, గృహ నిర్మాణం కోసం వడ్డీలేని రూ 10 లక్షలు ఇస్తున్నట్లు, రిటైర్మెంట్ 61 సంవత్సరాలకు పెంచామని, ఐ.ఐ.టి, ఐ.ఐ.ఎం.విదేశాల్లో చదివే కార్మికుల పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్, మెడికల్ ఇన్వాలిడేషన్ లో ఉద్యోగం వద్దనుకుంటే రూ.25 లక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిపెట్టిన ఘనత తెలంగాణ బొగ్గుగని కార్మిక కార్మిక సంఘానిది అని అన్నారు. కొన్ని జాతీయ సంఘాలు కావాలని కార్మికులల్లో వారి యూనియన్ల ఉనికిని కాపాడుకోవాలని పనిగట్టుకొని మా యూనియన్ పై కార్మికులకు అబద్దాలు చెప్పి బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జీఎం చర్చల ప్రతినిధులు పెట్టం లక్ష్మణ్, వెంగళ కుమారస్వామి,ఆర్గనైజర్ సెక్రటరీలు భూపతి అశోక్, రమేష్, బుస రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, షిఫ్ట్ ఫిట్ సెక్రటరీ ప్రతాప్, రాజు నాయక్, శ్రీధర్, రౌతు సత్యనారాయణ, రంగు రాజశేఖర్ గౌడ్, రాకేష్, సర్దార్ శ్రావణ్ కుమార్, పాదం శ్రీనివాస్,. కొప్పుల రవీందర్, నరేందర్, ఫీట్టర్ అన్వర్ అలీ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించి వర్టికల్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయలో నగదు రివార్డులు, గుడ్ సర్వీస్ ఎంట్రీలను అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నైపుణ్యంతో నిర్వహించినప్పుడు కచ్చితంగా రివార్డులను అందించి ప్రశంసించడం జరుగుతుందని తెలిపారు. అలాగే స్టేషన్‌కు వచ్చిన బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించి, బాధితుల ఫిర్యాదును స్వీకరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని, పోలీసు వ్యవస్థ పోలీస్ స్టేషన్ నుండి మొదలై న్యాయస్థానంలో ముగుస్తుందని అన్నారు. న్యాయస్థానంలో విధులు నిర్వహించే కోర్టు డ్యూటీ అధికారి, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారి బాధితులకు న్యాయం జరిగేలా, నేరస్తులకు శిక్షలు పడేలా విచారణ చేపట్టినప్పుడు ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెండు నెలలలో 16 వర్టికల్స్ నందు ప్రతిభ కనబరిచిన 11 మంది పోలీస్ అధికారులు (ఎస్సైలు, సీఐలు) 30 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఇందులో ఐదుగురు కోర్టు డ్యూటీ అధికారులకు నేరస్తులకు శిక్షలు పడే అంశంపై ప్రతిభ కనబరిచినందుకు రివార్డులను అందించారు. అక్టోబర్ నెలలో 18 మందికి, నవంబర్ నెలలో 16 మందికి అవార్డులు ప్రధానం చేశారు. అదేవిధంగా ఇద్దరు ఐటి కోర్ సిబ్బంది షేక్ మురద్ అలీ, ఎస్ కిషోర్ లకు గత నెల రాష్ట్ర మాజీ డీజీపీ ఎం మహేందర్ రెడ్డి ప్రకటించిన జిల్లాల్లో సీసీటీఎన్ఎస్, హెచ్ఆర్ఎంఎస్, టీఎస్ఎస్ కాప్ రాష్ట్రస్థాయి అప్లికేషన్స్, వర్టికల్స్ లాంటి అంశాలను జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రకటించిన అవార్డును జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రధానం చేశారు. రివార్డులు అందుకున్న అధికారులలో డీసీఆర్బి ఇన్‌స్పెక్టర్ జె.గుణవంతురావ్, ఎస్సైలు ఏ హరిబాబు, బి పెర్సిస్, డి.రాధిక, కే.రవీందర్, సయ్యద్ ముజాహిద్, బి.సుమన్, ఎల్ ప్రవీణ్, ఈ సాయన్న, వి.విష్ణువర్ధన్, ఎం.ప్రవల్లిక ఉన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జై.కృష్ణమూర్తి, ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ దుర్గం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బయోమెట్రిక్, సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఖానాపూర్ బయోమెట్రిక్, సీసీ కెమెరాలను మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మున్సిపల్ కమిషనర్ రత్నాకర్ రావు నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఉద్యోగస్తులు, సిబ్బంది వేలిముద్ర బయోమెట్రిక్ స్కానర్‌ను, సీసీ కెమెరాలను, పరిశుద్ధ పనులను, పరిశీలించారు. అధికారులు సిబ్బంది విధులకు హాజరు అవుతున్నారా లేదా తెలువడానికి హాజరు పట్టికకు బదులు వేలిముద్ర బయోమెట్రిక్ స్కానర్‌ను ఏర్పాటు చేశామని ఉదయం, మధ్యాహ్నం వేళల్లో హజరు నమోదు అవుతుందని తెలిపారు.

వేధించిన కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు

జన్నారం : మైనర్ బాలికను వేధించి, ఫోటోలను సోషల్ మీడియాలో పెడుతానని వేధించిన కేసులో ఓ వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమాన విధిస్తూ జిల్లా సెషన్ కోర్టు అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి మైత్రేయి తీర్పునిచ్చినట్లు జన్నారం ఎస్సై సతీశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుధాకర్ అనే వ్యక్తి మండాలనికి చెందిన మైనర్ అమ్మాయిని ప్రేమిస్తున్నానని, మేసెజ్‌లు పంపుతూ వేధించాడు. ఐదేళ్లు అమెరికాలోని ఆర్మీలో పని చేశానని, నిర్మల్ జిల్లాలోని నర్సాపుర్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానని బెదిరించాడు. ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు 2019 అక్టోబర్ మాసంలో జన్నారం పోలీస్టేషన్లో అమ్మాయి తల్లి ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై వినోద్ కుమార్ సుధాకర్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఎస్సై మధుసుదన్‌రావు, సుధాకర్ చార్జ్‌షీట్ వేశారు: ఈ కేసుపై అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేందర్ ఉపాధ్యాయ తగిన సాక్షాలతో వాదించగా న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు. మైనర్ బాలికలను కాని అమ్మాయిలను వేధించడం, ఫోన్లో మెసేజ్లను పెట్టడం చట్టరిత్యా నేరమని, ఎవరైన అలాంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై పి సతీష్ హెచ్చరించారు.

ఆర్థిక సాయం అందజేత

ఖానాపూర్ : వాసవి మాత దేవాలయంలో పనిచేస్తున్న నిరుపేద తారాబాయ్ మనుమడి కాలు ఆపరేషన్ నిమిత్తం శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో రూ.8వేల ఏడు సేకరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-గుడిహత్నూర్

మండలంలోని సీతాగోంది, కోల్హారి, తోషం, మన్నూర్, గుడిహత్నూర్ గ్రామాల్లోని రైతువేదికలలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు జీవన ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డీఏవో పుల్లయ్య హాజరయ్యారు. సందర్భంగా డీఏవో మాట్లాడుతూ రైతులు పంటల్లో రసాయన ఎరువుల తగ్గించి జీవన ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు. జీవన ఎరువుల వాడకంతో భూమిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి పంటకు చేరుతుందన్నారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల వచ్చే ఖర్చు కంటే జీవన ఎరువుల తయారీకి తక్కువ ఖర్చు వస్తుందని వివరించారు. జీవామృతం తయారు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువుల వలన చీడపీడలను నివారించడమే కాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పది కిలోల పేడ, పది లీటర్ల ఆవు మూత్రం, రెండు కిలోల బెల్లం, రెండు కిలోల వేపాకులు, వంద లీటర్ల నీటిలో కలిపి ఉంచాలన్నారు. మూడు రోజుల వరకు దానిని భూమిలో పూడ్చిపెట్టి ఎకరం పంటకు ఈ సేంద్రీయ ఎరువులు పిచికారి చేస్తే చీడపీడలు నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సంగ అశన్న, సీతాగోంది ఉప సర్పంచ్ అరుగుల సంతోష్ గౌడ్, ఎఓ రేవతి, ఎఈఓలు, సాయి ప్రణీత్, వెంకట్, శ్రీధర్, వంశీ, స్రవంతి రైతులు పాల్గొన్నారు.

రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తోంది

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

అమాయక రైతులను మళ్ళీ మాయ మాటలతో మోసం చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమయ్యిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కల్లిబొల్లి మాటలతో పత్రిక సమావేశాల్లో ప్రసంగాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై, నరేంద్రమోడీపై బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తి అవస్తవాలన్నారు. నిజంగా కేసీఆర్‌కు గాని ఎమ్మెల్యే జోగు రామన్నకు గాని రైతులపై చిత్త శుద్ధి ఉంటే కేంద్రం అందిస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రైతులకు అందించేవారని, దీని ద్వారా ఈ సంవత్సరం అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 35 వేలు పరిహారం దక్కేదన్నారు. అటు పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో రైతుకట్టాల్సిన ఫసల్ భీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే భరించిందన్నారు. రైతులకు రాయితీ విత్తనాలు ప్రత్యేక రాష్ట్రంలో ఒక్క గింజ కూడా దొరక లేదన్నారు. రైతులకు చేస్తామన్న రూ.లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పటి వరకు అమలు చేయలేదని దీని వల్ల రైతుల లక్ష రుణం రెండు లక్షలయ్యిందన్నారు. రైతు బంధు సక్రమంగా అమలు కావడంలేదన్నారు. సమావేశంలో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు దయాకర్, రత్నాకర్‌రెడ్డి, జోగు రవి, దినేష్ మాటోలియ, కష్ణ.గంగాధర్, భీం సేనరెడ్డి, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుర్మ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- ఆదిలాబాద్ కలెక్టరేట్

బీసీల ఆత్మగౌరవానికి పెద్దపీఠ కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే సాధ్యమైందని ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. పట్టణంలో దస్నాపూర్ లో రూ.10 లక్షలతో నిర్మించిన కుర్మమ సంఘ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కురుమ కులస్తులు, నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కురుమ కులస్తుల సాంప్రదాయ సాంస్కృతిని తెలియజేస్తూ కరీంనగర్‌కు చెందిన ఒగ్గు కళాకారుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభ లో ఎమ్మెల్యేకు గొర్రె పిల్లను బహుకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలు ఆర్థిక రాజకీయంగా వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీసీ సంక్షేమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రారంభమైందని రాజకీయంగా బీసీలు ముందుకు పోతున్నారన్నారు. బీసీ సంక్షేమానికి బీసీ గురుకులాలతో పాటు బీసీ రుణాలు, కురుమలకు గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపడేలా చేస్తున్నట్లు తెలిపారు. చట్టసభలలో సైతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జాషువా స్మారక కవితల పోటీలో ఆదిలాబాద్ కవులకు అవార్డులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాష్ట్ర స్థాయిలో విమల సాహితి సమితి, పాలపిట్ట సంయుక్తంగా హైదరాబాదులో నిర్వహించిన జాషువా స్మారక కవితల పోటీల్లో జిల్లాకు చెందిన కవులకు అవార్డులు వరించాయి. ఆదిలాబాద్‌కు చెందిన ఇద్దరు కవులు రచించిన కవితలు అత్యుత్తమైనవిగా ఎంపికయ్యాయి. రూపాంతర కాలం కవితకు డా.ఉదారి నారాయణ ఎంపిక కాగా.. పాడుకాలం కవితకు బొల్లారపు బాబన్న ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

ప్రజల సౌకర్యార్థం రోడ్డు మరమ్మతులు

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ ఐదో వార్డులోని ఇంద్రనగర్ నుండి టవర్స్ కాలనీ, కరీం కాలనీలోని పిచ్చి మొక్కలతో రోడ్డుపై నడవడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉండటంతో శుక్రవారం వార్డ్ కౌన్సిలర్, పరిమి లత సురేష్ మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మొరం పోయించి బ్లేడ్ బండి సాయంతో రోడ్లను శుభ్రం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్‌లో శుక్రవారం సర్పంచులు వివిధ శాఖల అధికారులు నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉంటు ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆంబోతు శ్రీనివాస్, ఏపీఎం మైస రమేష్, సర్పంచులు సుజాత పరమేశ్వర్, ఉపసర్పంచ్‌లు ఫడ్ విష్ణు, ఇస్రు, ఏఈఓ సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశాల్ కోటగిరీ, రైతుబందు సమితి మండల అధ్యక్షుడు శివాజీ చకోర్, ఫీల్డ్ ఆఫీసర్ సునీల్, సీసీ సంతోష్, శ్రీరాం. ఎఫ్ఏలు బాపురావ్, మోతిరాం, శివాజీ ప్రసిడెంట్ యూత్ అద్యక్షుడు ఫడ్ రవి, జాదవ్ విజయ్, విలాస్, భీంరావ్ ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
www.navatelangana.com
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
శనివారం 14 జనవరి 2023

యువత వివేకానందుని బాటలో నడువాలి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

యువత వివేకానందుని మార్గంలో పయనించి అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలలో మండలంలోని చింతల సాంగ్వి గ్రామంలో తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ తండ్రి పేరుమీద సొసైటీ ఏర్పాటు చేసి వివిధ సేవాకార్యక్రమాలు చేపడుతూ యువతకు తుల అరుణ్ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మండలంలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు, అనాథలకు, యువతకు అండగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ విజయ సుంగన్న, పంచాయతీ సెక్రటరీ భీం సింగ్, సొసైటీ సభ్యులు కొడారి శ్రీకాంత్, మల్లెపూల అఖిల్, గాజుల సురేష్, ప్రశాంత్, హరీష్, గ్రామస్తులు పూసం జంగు, ఈశ్వర్, మహేష్, యువకులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-నార్నూర్

ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి శుక్రవారం గిరిజన గ్రామాలను సందర్శించారు. మండలంలోని మాన్కాపూర్, ఎంపల్లి గ్రామ పంచాయతీలో ఎంపల్లి తండ కోలాంగూడ గ్రామాలను సందర్శించి, పీఎంఏఏజీవై నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు గ్రామాభివృద్ధి పనులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కోలాంగూడలో అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచ్ రాథోడ్ గోవింద్ నాయక్ పీఓ దృష్టికి తీసుకెళ్లారు. మాన్కాపూర్ చెరువు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నీరు అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపీడీఓ కావల రమేష్, సర్పంచ్ రాథోడ్ గోవింద్ నాయక్, ఉపసర్పంచ్ మడావి పైకు టీఏ సచిన్, కార్యదర్శి అనురాగ్ ఉన్నారు.

నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

మాల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌తో పాటు రిటైర్డ్ టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన డైరీని ఎమ్మెల్యే జోగు రామన్న శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాల సంక్షేమ సంఘం అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ మిగిలిపోయిన పనులను సైతం కొత్త సంవత్సరంలో పూర్తి చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. అలాగే సంఘ సభ్యులు ఎల్లవేళలా అండగా ఉండాలని సూచించారు. మాల సంక్షేమ సంఘానికి తన వంతు పూర్తి సహాయం అందిస్తూ ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు.

అమ్మవారి సన్నిధిలో బిగ్‌బాస్ ఫేమ్ సినీ నటుడు బాలాదిత్య

నవతెలంగాణ-బాసర



సరస్వతి దేవి అమ్మవారిని శుక్రవారం బిగ్‌బాస్ ఫేమ్, సినీ నటుడు బాలాదిత్య కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో బాలదిత్యాచే కుంకుమార్చన పూజలు జరిపించి ఆరతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ అర్చకులు వీరిని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బిగ్‌బాస్ ఫెమ్ బాలాజీతో ఫోటోలు దిగేందుకు భక్తులు స్థానికులు పోటీ పడ్డారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని, బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి కులస్తులు, ఇంద్రమ్మ కాలనీకి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వంతో పాటు బీజేపీ నాయకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగుప్రేమేందర్, ఆత్మ డివిజన్ చైర్మెన్ జిట్టా రమేష్, కౌన్సిలర్లు అజయ్, పవన్ నాయక్, నాయకులు రాంకుమార్, మిషు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మమత పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఆర్జీయూకేటీ వీసీ

నవతెలంగాణ-బాసర



తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారిని శుక్రవారం ఆర్జీయూకేటీ వైస్‌ఛాన్స్‌లర్ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, అభినందనలు తెలిపారు. యూనివర్సిటీలో చేపట్టిన మార్పుల గూర్చి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. త్వరలో బాసర ఆర్జీయూకేటీని సందర్శిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హామీ ఇచ్చారని వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణ తెలిపారు. వీరి వెంట యూనివర్సిటీ అధికారులు ఉన్నారు.

ఘనంగా సప్తహ ముగింపు వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

అదిలాబాద్ మండలం పిప్పల్‌ధరి గ్రామంలో శుక్రవారం ఘనంగా సప్తహ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఏడు రోజుల నుండి శిభిరంలో బ్రహ్మనిష్ఠ సద్గురు శ్రీ బాజీరావు బాబా బోధనలు అధ్యాత్మిక జ్ఞానంతో పాటు క్రమశిక్షణ భక్తి భజన కీర్తనలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా, మహా రాష్ట్ర నుంచి భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, బీజేపీ నాయకులు కంది శ్రీనివాస్, ఎంపీపీ గంద్రత్ రమేష్, వైస్ ఎంపీపీ జంగుపటేల్, బీఆర్ఎస్ నాయకులు కుమ్ర రాజు, గ్రామసర్పంచ్ టేకం పార్వతిచంద్రాజీ, మినుకు నారాయణ, పిప్పల్‌ధరి గ్రామ పెద్దలు కరమరుగుల సంటెన్న, సురుకుంటి నారాయణ, బోనగిరి నారాయణ, బండారి అడెల్లు, యువకులు మనేష్, ప్రణీత్, సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరిఖని పట్టణంలో ఈనెల 22వ తేదీన జరగనున్న నేతకాని సంఘం మహా ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఎమ్మెల్యే జోగు రామన్న ఆవిష్కరించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు కలాలి నర్సయ్య, డాక్టర్ బండారి రవీందర్, జాడీ రవీందర్, జాడి రాజిరెడ్డి పాల్గొన్నారు.

కంటి వెలుగులో ఆశాలకు

అదనపు పారితోషికం ఇవ్వాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కంటి వెలుగు కార్యక్రమానికిగాను ఆశాలకు అదనపు పారితోషికం చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక డీఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం 2023 జనవరి 18 నుండి వంద రోజుల పాటు ఉండనున్న నేపథ్యంలో ఆశాలు తప్పనిసరిగా పనిలో ఉండాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. అయితే ఆ పనికి ప్రభుత్వం ఇంతవరకు అదనపు పారితోషకాన్ని ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. కంటి వెలుగు కార్యక్రమం సమయం ఆసన్నమవుతున్న అదనపు పారితోషిక విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఆశాలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆశాలకు నిర్ణిత వేతనం లేదని పనిని బట్టి పారితోషకాలు ప్రభుత్వం చెల్లిస్తోందని అన్నారు. అటువంటి పారితోషికాల లిస్టులో కంటి వెలుగు కార్యక్రమం లేదని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం అనేది ప్రభుత్వం అదనంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అదనపు పనికి అదనపు పారితోషికం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. వంద రోజుల పాటు చేసున్న పనికి పారితోషికం నిర్ణయించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అనేక సందర్భాలలో అనేక అదనపు పనులు ఉచితంగా చేయించుకోవాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణిత వేతనం లేక అదనపు పారితోషికాలు ప్రభుత్వాలు చెల్లించకపోవడంతో ఆశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా కంటి వెలుగు కార్యక్రమానికి గాను ఆశాలకు అదనంగా పారితోషికాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే సునీత, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం సుజాత, ఏ ఆశ, బి.హారిక, టి.గీరుబాయి, జి.రజిత, కే.సువర్ణ, బి.స్వరూప, కే. శారద, కే.పద్మ, సువర్ణ పాల్గొన్నారు.

ఉపాధి పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి



నవతెలంగాణ-ఉట్నూర్

ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతాల్లో, అడవిలో ఉన్నా ధర్మాజీపేట్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికార వివరాలను సిబ్బందిని పీఓ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఆర్ నగర్‌లో సీపీఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ద్వారా సాగు చేస్తున్న మామిడి, ఉసిరి పంటలను పరిశీలించారు. మామిడి, ఉసిరి తోటల పెంపకం, వర్మి కంపోస్ట్ యూనిట్, టీఎఫ్‌ఎస్సీ సెంటర్ నిర్వహణ, వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఉపయోగాలు, నిర్వహణ, విత్తన బ్యాంకు, విత్తన నిల్వ కార్యకలాపాలు, అంతర పంటల సాగు, అలాగే సంస్థ కార్యక్రమాల ద్వారా రైతు పొందిన లాభాలు గ్రామీణ ప్రాంతాలలో సంస్థ ద్వారా జరుగుతున్న కార్యకలాపాలను నిర్వాహకులను పీఓ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి పీఓ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ఐటీడీఏ ద్వారా స్వయం ఉపాధి కోసం రుణాలను అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సౌకర్యం లేని కొలాం గ్రామాలకు ఐటీడీఏ ద్వారా సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకవస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. పీఓ వెంట. ఐటీడీఏ పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, కొలం సంఘ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేస్తూ విధుల నుంచి తొలగించిన 35 మందిని తిరిగి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. ఈ విషయమై శుక్రవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియూ) అనుబంధ ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు, సూపర్ వైజర్లను అనధికారికంగా విధుల నుండి తొలిగించిన 35 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కృష్ణ కన్స్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా విధుల నుండి తొలగించారన్నారు. కలిసిన వారిలో రిమ్స్ కార్యదర్శి పెర్క దేవిదాస్, రిమ్స్ ఉపాధ్యక్షురాలు సుమన్‌తాయి, రిమ్స్ ఉపాధ్యక్షులు అరుణ్, రిమ్స్ సహాయ కార్యదర్శి పొచ్చన్న ఉన్నారు.

ఉద్యోగస్తుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-దిలావర్‌పూర్



నర్సాపూర్(జి)మండలంలోని అల్లి(కె) గ్రామంలో ఉద్యోగస్తుల సహకారంతో శుక్రవారం రోజున నిర్మల్ డిఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వార రక్షణ చర్యలు సులువు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. యువత దురలవాట్లకు లోనవకుండా ఉత్సాహవంతంగా ఆటలు ఆడేందుకు సిద్ధపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిని సుధాకర్, సీఐ వెంకటేష్, ఎస్సై పాకాల గీత పాల్గొన్నారు.

దొడందకు చేరుకున్న మెస్రం వంశీయులు.

నవతెలంగాణ- ఇంద్రవెల్లి

మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం కేస్లాపూర్‌లోని నాగోబా దేవత మహాపూజకు ఉపయోగించే గంగాజలం కోసం మెస్రం వంశీయులు గంగాజలంతో గురువారం రాత్రి మండలంలోని దొడంద గ్రామ పొలిమేరకు చేరుకున్నారు. ఖటోడ(పూజారి) కోసు,దర్బ్యా,హన్మంతు, ప్రధాన్‌లు మెస్రం దాదేరావ్,గణపతి, తిరుపతిలతో పాటు,172 మంది తిరుగు ప్రయాణంలో చేరుకున్నారు.పవిత్ర గంగా జలం ఝారి(కలశం) ను గ్రామ పొలిమేరలోని చెట్టుకు కట్టి భద్రపరిచారు.మెస్రం వంశీయులు ఇక్కడ ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు నాలుగు రోజుల పాటు బస చేస్తారు. ఈ నెల 17 న పవిత్ర గంగా జలం తో మండల కేంద్రములోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుంటారు. సంప్రదాయాల ప్రకారం పూజలు చేసిన తదనంతరం అదే రోజున కేస్లాపూర్‌లోని మర్రిచెట్టు వద్దకు చేరుకుంటారు.



జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నాగోబా జాతరకు ఏర్పాట్లను వేగవంతం చేయాలని డివిజన్ పంచాయతీ అధికారి భిక్షాపతిగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన లెవెలింగ్, తాత్కాలిక స్నాన వాటికల తదితర పనులను పరిశీలించారు. జాతర ఆరంభం నుంచి ముగిసేవరకు పంచాయతీ సిబ్బంది చెత్తా,చెదారం లేకుండా ఎక్కడికక్కడ విధుల్లో ఉండాలని సూచించారు. తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు.

వైకుంఠ రథం విరాళం

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని జామ్ గ్రామానికి చెందిన గడ్డం రామకృష్ణారెడ్డి, వెంకట నర్సయ్యతో కలిసి శుక్రవారం మైల్‌స్టోన్ డెవలపర్స్ అండ్ బిల్డర్స్ ప్రయివేట్ లిమిటెడ్ తరఫున సుమారు రూ. మూడు లక్షల రూపాయల విలువ గల వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామ ఇన్‌చార్జీ సర్పంచ్ కరిపే విలాస్‌లు విరాళ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

యువత సమాజ సేవలో ముందుడాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

యువత సమాజసేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలని బోథ్ నియోజకవర్గ యువ నాయకులు అడ్వొకేట్ రాథోడ్ విశ్వజిత్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించనున్న భారత్ రాష్ట్ర సమితి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాజకీయ రంగాల్లో రాణించాలని అన్నారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా దేశ భవిష్యత్తుకు అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్చ లవణ్య, జిల్లా డీసీసీబీ అధ్యక్షులు అడ్డి బోజారెడ్డి, భారత్ రాష్ట్ర సమితి బోథ్ నియోజకవర్గ నాయకులు, రాథోడ్ సూర్యప్రకాష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్, బోథ్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోలంకి రుక్మన్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు కానిందే రాజారామ్, తలమడుగు మండల అధ్యక్షులు తోట వెంకటేశ్, భీంపూర్ మండల అధ్యక్షులు నాగయ్య, మండల మహిళ అధ్యక్షురాలు విద్యాసాగర్, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ నర్సిరెడ్డి, బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అంకుశ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు రియాజ్ ఖాన్, మండల యూత్ అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్, మండల నాయకులు చట్ల జగదీష్, కోడారి నరేష్, ఉత్తం, మోహన్, సాకేశ్, కేశవ్, సంతోష్, ఆనంద్, సతీష్, ఉశన్న, వినోద్, ప్రభాకర్, ఆకాష్, సర్పంచులు అనిత, రాములు, లక్ష్మీన్, చందర్‌సింగ్, అబ్దుల్లా, ప్రకాష్, సంతోష్, వినోద్ పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి



నవతెలంగాణ- ఇంద్రవెల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సంబందిత శాఖల అధికారులు విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి జగదీష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.వివిధ గ్రామాల్లో తలపెట్టిన కంటి వెలుగును ప్రజలకు తెలియజేయాలన్నారు. కంటి సమస్యలతో బాధ పడే ప్రతి ఒక్కరికీ ఉచితంగా పరీక్షలతో పాటు కంటి అద్దాలను సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైద్యులు కమలాకర్,ఎంపీడీఓ పుష్పలత,ఎంపీపీ పి.శోభ జడ్పీటీసీ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గాన్ని బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుల సంద అశోక్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, సభ్యులు రాజేశ్వర్, చంద్రశేఖర్ లను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ ముందుంటుందని ఈ సందర్భంగా సంద అశోక్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పార్థసారథి, చిక్కాల దత్తు, అన్నదానం జగదీశ్వర్, ప్రమోద్ కుమార్ ఖత్రి, అశోక్, గంగాధర్, నవీన్ ఉన్నారు.

అడవులను సంరక్షించడం అందరి బాధ్యత



నవతెలంగాణ- సిరికొండ

అడవులను సంరక్షించడం అందరి బాధ్యత అని సిరిచెల్మ టైగర్ జోన్ డిప్యూటీ రేంజ్ అధికారి గీరయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ప్రమాదంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అడవులను అగ్ని ప్రమాదాల బారి నుండి రక్షించాలని,అడవిలో నిప్పు కాకుండా పువ్వులు ఉండాలని కోరారు.అడవిలో నిప్పు పెట్టడం,బీడీలు కాల్చడం నేరమని అన్నారు.ఎవరైనా నిప్పు పెడితే రూ.5వేల జరిమాన, 3 సంత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని అన్నారు.అడవిలో అగ్ని ప్రమాదం జరిగితే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు సందీప్,విఠల్,ఈశ్వర్,అమూల్,శివాజీ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 14 జనవరి 2023

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు

నవతెలంగాణ-భీమారం

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై జి.సుధాకర్ హెచ్చరించారు. సంక్రాంత్రి పండుగ వేడుకల్లో బాగంగా కొందరు కోడి పందాల స్థావరాలను ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తు పట్టుబడిన సందర్భాలను గుర్తు చేస్తూ.. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం జనార్ధన్, మద్దికల్ గ్రామానికి చెందిన చింతం బాపులను ముందసస్తుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా పండుగను దృష్టిలో ఉంచుకొని కోడి పందాల స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే అందులో పాల్గొనవద్దని సూచించారు.

సంక్రాంతి సైకిల్ రేస్ పోటీలు

నవతెలంగాణ-హాజీపూర్

యువరాజ్యం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ 15 సైకిల్ రేస్ పోటీలను ఆదివారం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకులు గొర్రె లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు మండలానికి చెందిన వారై 15 సంవత్సరాల లోపు వయస్సు వారై వుండాలని తెలిపారు. ఈ పోటీలు ఆదివారం ఉదయం 10.30నిమిషాలకు ప్రారంభ మవుతాయన్నారు. పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి కింద రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, మూడవ బహుమతి రూ.వెయ్యి నగదు బహుమతి ఇస్తామని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే వారు సొంతంగా సైకిల్ తో పాటు ఆధార్ కార్డ్ విధిగా తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు 9676172580, 9948543085, 9441536565 ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవలన్నారు. పోటీలు మండలంలో గుడిపేట్ బుగ్గగట్టు హనుమాన్ విగ్రహం ఎదురుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పాలి



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించి నాన్యమైన విద్యా బోధన అందించాలని ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన బొటానికల్ గార్డెన్‌లో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, కళాశాలలో ఆహ్లాదాన్ని అందించేందుకు దాదాపు 200 మొక్కలు నాటినట్టు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన సహజ వాయువును అందిస్తుందన్నారు. వాతావరణం సమతుల్యతను కాపాడేందుకు సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి నాటిన ప్రతీ మొక్క నషించకుండా కాపాడాలని సూచించారు. విద్యారంగం అభివృద్ధే లక్ష్యంగా ప్రయివేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదితున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని రకాల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలో విజవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీఓ ప్రభాకర్ రావు సూచించారు. స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో మహాలక్ష్మి మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి కంటి వెలుగు కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామ పంచాయతీల వారిగా దృష్టి లోపం ఉన్న ప్రతి ఒక్కరు, 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు నిర్దేశిత కంటి వెలుగు పరిక్ష కేంద్రాల్లో పరిక్షలు చేయించుకునే విధంగా కృషి చేయాలని కోరారు. కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

కంటి వెలుగు కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-భీమారం

కంటివెలుగు కార్యాక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం స్థానిక వైద్య ఆరోగ్య ఉపకేంద్రంలో ఎంపీడీఓ శ్రీనివాస్ విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం రెండో విడతలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నేతకాని మహా ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న రామగుండం ఎన్టీపీసీలో నిర్వహించే తెలంగాణ నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం సభ పోస్టర్లను విడుదల చేశారు. నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కోమటిచేను సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, నేతకాని మహర్ కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జాడి రాంచందర్, జిల్లా మాజీ ఉపాధ్యాక్షుడు గోనె రవి, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం రాంచందర్, నాయకులు అక్కెపల్లి బుగ్గ రాజు, సల్లూరి ప్రభాకర్, దుర్గం సూర్య ప్రకాశ్, దుర్గం శేఖర్, రత్నం రాజన్న పాల్గొన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని గట్రావ్‌పల్లి, బుగ్గగూడ గ్రామాల్లో నిర్వహించే రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాహుల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు నిర్వాహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం సోనాపూర్ ప్రథమిక పాఠశాలలో చేపటడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంపీఓ నాగరాజు, సర్పంచ్‌లు పెంద్రం రాజు, విజయ లక్ష్మీ, కార్యదర్శి తనూజ ఉన్నారు.

సంస్థను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడుదాం



నవతెలంగాణ-నస్పూర్

వెజ్ పొడిపై విమర్శలు చేయక సమస్యను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు మెంబర్ మందా నరసింహారావు ఇతర యూనియన్ నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్కే న్యూటెక్ గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు రాంచీలో సమ్మె సదస్సుపై నిర్ణయం తీసుకోబోతున్నారనే భయంతోనే నేడు యాజమాన్యం ప్రభుత్వం తలోగ్గి 19 శాతం వేతనాల పెరుగుదలకు అంగీకారం తెలిపిందని అన్నారు. వేతన ఒప్పందంపై విమర్శిస్తున్న కొన్ని సంఘాల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ విమర్శ, ప్రతి విమర్శ సహజమేనని, గెలిచిన సంఘాల నాయకులు యాజమాన్యాన్ని ఒప్పించి అలవెన్సుపై ఐటి మాఫీ చేయించాలని,మెటర్నరీ లీవు ఇప్పించాలని, గనులలో ప్రైవేటు ఎస్‌డిఎల్ మిషన్లు దించకుండా ఎందుకు ఆపలేకపోతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికే అన్ని సంఘాలు ఆర్‌ఎల్సి వద్ద చేసిన అగ్రిమెంట్లపై యాజమాన్యం సర్క్యులర్ ఇవ్వకపోతే ఏం చేస్తున్నారని దీనిపై ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అన్నారు. 19శాతం కనీస వేతన పెరుగుదలతో కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న కార్మికుల సైతం ఆదాయ పన్ను పరిధిలోకి వస్తున్నందున ఇప్పటికైనా అలవెన్సులపై ఐటి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కొందరు తెలిసి తెలవకుండా మాట్లాడుతున్నారని అన్ని సంఘాలుగా ఐక్యంగా కలిసి ఉన్నప్పుడే యాజమాన్యంపై ప్రభుత్వంపై పోరాడగలమని అందుకే ఇప్పటికైనా సింగరేణిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కలిసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో ఇప్పటికే కొంత శాతాన్ని అమ్మేశారని, ఆదాయ పన్ను రద్దు కోసం కేంద్రంలో తెలంగాణ పార్లమెంట్ సభ్యులు పోరాడాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలకు కార్మికులు మరింత మద్దతు తెలిపాలని అప్పుడే యాజమాన్యంపై ప్రభుత్వాలపై పోరాటాలు చేయగలుగుతామని, రానున్న కాలంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ మరింతగా బలోపేతం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి గోదారి భాగ్యరాజు, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కస్తూరి చంద్రశేఖర్, ఫిట్ సెక్రటరీ అజయ్, వెంగళ శ్రీనివాస్, సుధాకర్, అశోక్,నాను, సీనియర్ నాయకులు సంఘం రాజయ్య, రాజేశం, ప్రజలు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిక్షారంలో టీబీజీకేఎస్ విఫలం



నవతెలంగాణ-రెబ్బెన

భారతదేశ బొగ్గుగని కార్మికుల 11వ వేజ్‌బోర్డులో 19 శాతం పెరుగుదల కార్మికుల విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కార్యదర్శి ముత్తె సమ్మయ్య అన్నారు. గోలేటి ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో నిర్వహించిన సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోలిండియా యాజమాన్యం ఎన్నో అవరోధాలు సృష్టించినా.. కార్మిక వర్గం జాతీయ సంఘాలు ఏకతాటిపై ఉండి 8వ సమావేశంలో 19 శాతం వరకు జీతం పెరుగుదల సాధించుకున్నారని అన్నారు. ఏ ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఇలాంటి ఒప్పందం జరగలేదన్నారు. దీనిపై అవగాహన లేక టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడడం వారి తెలివితక్కువ తనానికి నిదర్శనమన్నారు. సింగరేణిలో ఎన్నో హక్కులను సాధించిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ గెలిచిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో, హక్కులను కాపాడడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏఐటీఏసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరిగాయన్నారు. కానీ ఇప్పుడు టీబీజీకేఎస్ దానిని తుంగలో తొక్కిందన్నారు. వెంటనే ఈపీ, ఎలక్ట్రీషియన్‌లు, ఈపీ ఫిట్టర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో గోలేటి బ్రాంచ్ కార్యదర్శి సోమారం తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి, ఫిట్ కార్యదర్శులు దూపక రాజన్, రఘునాథ్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రెహమాన్, మారం శ్రీనివాస్, శేషు, చంద్రశేఖర్, ఆనంద్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు కె.నాగరాజు, శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి నర్సింగరావు, సహాయ కార్యదర్శి దివాకర్, నాయకులు చిట్యాల పోశం, పుట్ట అంజయ్య, కృష్ణమోహన్, ఓదెలు, కత్తి శంకర్, కోటి పాల్గొన్నారు.

11వ వేజ్‌బోర్డు ఒప్పందంతో మెరుగైన వేతనాలు



నవతెలంగాణ-జైపూర్

11వ వేజ్‌బోర్డు ఒప్పందంతో బొగ్గు గని కార్మికులు మెరుగైన జీతభత్యాలు పొందనున్నారని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఇందారం-1ఏ గని పిట్ కార్యదర్శి నవీన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఉదయం గని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. మినిమం గ్యారంటీ బెనిఫిట్ 19 శాతం ఒప్పందంతో మొదటి క్యాటగిరి కార్మికునికి దాదాపుగా రూ.7 వేలు సీనియర్ కార్మికునికి రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు వేతనం పెరుగుతుందని అన్నారు. ఇది కార్మికుల విజయంగా చెప్పుకోవచ్చునని అన్నారు. అదే క్రమంలో ఈ ఒప్పంద ద్వార మొదటి క్యాటగిరి ఉద్యోగుల జీతభత్యాలు ఎగ్జిగ్యూటీవ్ క్యాడర్ ఈ-4 జీతాలు దాటిపోతున్నందున అధికారుల సంఘం కోల్ ఇండియా చైర్మెన్‌కు లేఖ రాయడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ లేఖ కారణంగా భవిష్యత్తులో జరుగబోవు అలవెన్స్‌పై చర్యలలో కార్మికులకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున వెంటనే అధికారుల సంఘం తమ లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడంలో యాజమాన్యం కాలాయాపన చేయడం కోర్టు దిక్కారణ అవుతుందని హెచ్చరించారు. వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరుపాలని ఈ సంధర్భంగా డిమాండ్ చేశారు. సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్కే బాజీసైదా, కే.వీరభద్రయ్య, బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ దొంగల సత్తయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి అరిక రాజయ్య, ట్రేడ్‌మెన్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, శంకరయ్య, తిరుపతి, సురేష్‌బాబు, నవీన్, రమేశ్, మహిపాల్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



నవతెలంగాణ-బెజ్జూర్

క్రీడల్లో గెలుపోటములు సహజమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని కుంటలమానెపెల్లి గ్రామంలో స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతరం స్ఫూర్తి యూత్ సభ్యులను అభినందించారు. కబడ్డీ పోటీలో గెలుపొందిన మండలంలోని కాటెపల్లి జట్టు ప్రథమ బహుమతి సాధించగా రెబ్బెన జట్టు ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, జడ్పీటీసీ పుష్పలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సకారాం, లోడ్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస్, కొండపల్లి సర్పంచ్ సంజీవ్, కుంటలమానెపెల్లి ఉప సరపంచ్ మోహన్, ఆదివాసీ మండల ప్రధాన కార్యదర్శి కె తిరుపతి, ఉపాధ్యాయులు ధర్మయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలతోనే ఆదివాసులకు మనుగడ

నవతెలంగాణ-జైనూర్

ఆదివాసుల మనుగడ సంస్కృతి సాంప్రదాయాలతోనే ముడిపడి ఉందని, మన సంస్కృతిని ఎప్పటికీ మరిచిపోవద్దని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని జంగాం ఘాట్స్ వద్ద గల హనుమాన్ ఆలయాన్ని సందర్శించి జంగో లింగో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉషేగావ్ గ్రామ పంచాయతీకి చెందిన ఉయిక రమాకాంత్-సుమిత్రాబాయి దంపతులు ఆలయంలో జంగో లింగో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జంగో లింగో దీక్షతో మనశ్యాంతితో పాటు ప్రశాంతత లభిస్తుందన్నారు. పూర్వకాలం నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసీ సమాజం ఎప్పటికీ మరిచిపోవద్దన్నారు. పుష్యమాసంలో ఆదివాసులు భగవంతుడిని నియమ నిష్టలతో కటోరంగా ఉంటూ దేవుని కొలిచే మాసమని గుర్తు చేశారు. కాలంతో పాటు మన జీవన విధానంలోఓ విద్యాభివృద్ధితో పాటు వ్యవసాయ, వ్యాపారపరంగా ఆదివాసులు అభివృద్ధి చెందుతూ సమాజంలోఓ అనేక విధాలుగా మార్పులు వచ్చినా సంస్కృతిని మర్చిపోకూడదన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, ఎంపీడీఓ ప్రభుదయ, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, కెరమెరి జడ్పీటీసీ సెడ్మకీ ధృవత, ఉషేగాం ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, సర్పంచ్‌లు శ్యాంరావు, రాము, నాయకులు పుసం మారుతి, కుమ్ర విశ్వనాథ్, సెడ్మకి సునిల్ పాల్గొన్నారు.



యువతకు సామాజిక బాధ్యత ఉండాలి



నవతెలంగాణ-జైపూర్

దేశ భవిష్యత్తు పట్ల యువకులు సామాజిక బాధ్యత కలిగివుండాలని శ్రీరాంపూర్ సీఐ రాజు సూచించారు. జైపూర్ ఎస్సై రామకృష్ణతో కలిసి శుక్రవారం ఇందారం గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు ఆట పాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో ఆటపాటలు ఎంతగానో ఉకపరిస్తాయని పేర్కొన్నారు. స్నేహ పూరిత పోటీ తత్వంతో ఆటల పోటీల్లో పాల్గొనడం క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చాలని సూచించారు. ప్రధానంగా యువకులు చెడు అలవాట్లు, అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఇందారం సర్పంచ్ గడ్డం మంజుల ప్రసాద్, వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేష్, ఎంపీటీసీ అరిక స్వర్ణ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీల్లో మండల పరిదిలో గల వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొంటుండగా స్థానిక నాయకులతో కలిసి ఆయన పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సుంకరి శ్రీనివాస్, మల్లేష్, వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రి హెల్త్ ఆఫీసర్ లలిత, డీపీఏ ఓసీ(2) ఎక్స్‌టెన్షన్ ఏరియా వర్క్‌షాపు, ఏరియా స్టోర్స్ ఉద్యోగులకు రోడ్డుభద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు లలిత మాట్లాడుతూ రహదారిపై వెళ్లే సమయంలో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే సురక్షితంగా గమ్యాన్ని చేరవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి విధులకు హాజరవుతున్న సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. గమ్యం చేరడానికి ఆలస్యమైనా నిబంధనలను తూచాతప్పకుండా పాటించాలని తెలిపారు. చిన్నపిల్లలకు రక్షణ లేకుండా ద్విచక్ర వాహనం వెనక భాగంపై కూర్చోనివ్వరాదన్నారు. కార్యక్రమంలో వర్క్‌షాపు డీజీఎం కృష్ణమూర్తి, వెల్ఫేర్ ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

తేనె శుద్ధి కేంద్రం పరిశీలిన

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని తేనె శుద్ధి కేంద్రాన్ని శుక్రవారం సీపీఓ రవీందర్ పరిశిలించారు. ఈ కేంద్రంలో జరుగుతున్న తేనె ఉత్పత్తి, మార్కెట్‌పై ఎలా వ్యాపారం జరుగుతుందని ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న తేనెను ఎక్కువ మొత్తంలో వ్యాపారం సాగించేలా చర్యలు తీసుకొని లాభాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రామకృష్ణ, ఏపీఎం మహేష్ పాల్గొన్నారు.

పేకాట, కోడి పందాలు ఆడితే చర్యలు

నవతెలంగాణ-వేమనపల్లి

సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం, పేకాట ఆడినా, నిర్వహించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుమానిత కోడి పందేలు ఆడేవారిని పిలిపించి వారికి సీఐ విద్యా సాగర్, ఎస్ఐ నరేష్ లు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని బైండొవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. కోడిపందాలు, పేకాట నిషేధమని అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా కోడి పందాలు నిర్వహించిన, అలాగే పేకాట ఆడినా చర్యలు తప్పవన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పేకాట కోడి పందాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కోడి పందెం రాయుళ్ల బైండోవర్



నవతెలంగాణ-కోటపల్లి

కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి ఎస్ఐ వెంకట్ అన్నారు.గతంలో కోడి పందాలు నిర్వహించి దోషులుగా ఉన్న 9 మంది కోడి పందాల రాయుళ్లను శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా ఎవరైనా కోడి పందాల,పేకాట నిర్వహిస్తే శిక్ష అనుభవిస్తారని తెలిపారు.గ్రామాలలో కోడి పందాలు నిర్వహిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.యువత ఇలాంటి చెడు అలవాట్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.

సీఓఈ సెట్-2023కు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-తాండూర్

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సిఓఈ)లలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ అడ్మీషన్స్ కై నిర్వహించే ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వనిస్తున్నట్లు బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. శుక్రవారం సిఓఈ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ గురుకులాల సంస్థ విడుదల చేసిన సిఓఈ సెట్ - 2023కి సంబందించిన పలు వివరాలను తెలియజేసారు. ఈ నెల 12వ తేదీ నుండి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 5వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 బాలుర సిఓఈ లలో ఎంపీసీలో 800 సీట్లు, బైపిసి లో 800 సీట్లు, ఎంఈసిలో 40 సీట్లు సీఈసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు 21సిఓఈల్లో ఎంపీసీలో 920 సీట్లు, బైపిసిలో 920 సీట్లు, ఎంఈసిలో 120 సీట్లు, సీఈసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలోని విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.